## ఖమ్మం, కొత్తగూడెం పట్టు రైతుల విజ్ఞాన యాత్ర



2


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 23 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# చెదిరిన బతుకుల్లో పదవుల పండుగ

- రాష్ట్ర వ్యాప్తంగా 10,954 జీపీఓ పోస్టులు
- జీ ఓ నెంబరు 41 ద్వారా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- పూర్వ వీఆర్వోల కుటుంబాల్లో పెల్లుబుకుతున్న హర్షం
- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం
- సీఎం రేవంత్, రెవెన్యూ మంత్రి శీనన్నకు కృతజ్ఞతలు తెలిపిన టీవీఆర్ ఓ డబ్ల్యూ ఏ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు
- టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 41 తో చిన్నా భిన్నమై, చెట్టుకొకరు పుట్టకొకరుగా విసిరి వేయబడి, ఆత్మాభిమానం చంపుకుని, అవమాన భారంతో బతుకులు ఈడుస్తున్న పూర్వ వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ జీవో నెంబర్ 41 ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,954 గ్రామ పాలన ఆఫీసర్ పోస్టులను మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం రెవిన్యూ వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికిందని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలన ఆఫీసర్ను నియమించడం రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని రుజువు చేస్తుందని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. ఇందుకు గాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి, తుమ్మల నాగేశ్వరరావుకి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, సి సి ఎల్ ఏ నవీన్ మిట్టల్ కి, రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి కి గరికె ఉపేంద్ర రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో 10954 గ్రామ పాలన ఆఫీసర్స్ పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు మిగతా 2లో..

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం అదరహో

- చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వార్షికోత్సవ సంబురం
- హాజరైన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, డీఈవో సోమశేఖర్ శర్మ

4



## యస్.బి.ఐ.టి.లో ఆన్లైన్ బెట్టింగ్ యాప్లపై అవగాహనా సదస్సు



3

## బీఆర్ఎస్ నేతలకు చెన్నైలో ఘన స్వాగతం



3

## మంగల్ తండా సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

- నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరిన మాజీ సర్పంచ్ భర్త వీరన్న



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

మంగళ్ తండాలోని పలు సమస్యలపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను మాజీ సర్పంచ్ భర్త పిల్లలమర్రి వీరన్న శనివారం వినతి పత్రాన్ని అందించారు. మాదారం మైన్స్ క్వారీ నుంచి వచ్చే నీటిని మంగళ్ తండా చెరువుకి మళ్ళిస్తే రైతుల పొలాలకు నీరు అందుతుందని వినతిపత్రంలో కోరారు. సుమారు 50 కుటుంబాల రైతులు ఆ నీటితో పంటలను పండిస్తారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పలు వీధులలో సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పంటలకు కావాల్సిన నీటి విషయమై మాదారం మైన్స్ అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వీరన్న తెలిపారు. గ్రామంలోని సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ కలిసి వీరన్న అందించారు.

# చెదిరిన బతుకుల్లో పదవుల పండుగ

(మొదటిపేజీ తరువాయి..)

జీఓ ఎంఎస్ నెంబరు 41, తేదీ22 -3 -2025 ద్వారా రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక అధికారి నియమిస్తూ హర్షించదగిన పరిణామంగా భావిస్తున్నామని గరికె ఉపేంద్ర రావు అన్నారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో అశాస్త్రీయమైన పాలనతో ప్రభావాన్ని కోల్పోయిన రెవెన్యూ వ్యవస్థను పునర్ నిర్మాణం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గా చరిత్రకు ఎక్కుతుందని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖను బలోపేతం చేస్తూ 70 లక్షల మంది రైతుల భూ హక్కుల పరిరక్షణ కోసం...9 లక్షల 40 వేల మంది సన్న , చిన్న కారు, హరిజన, గిరిజన బడుగు, బలహీన వర్గాల రైతుల భూ పరిరక్షణ... 18లక్షల మంది రైతుల స్వల్పకాలిక భూ సమస్యల పరిష్కారంతోపాటు.. ఆభాది, గ్రామకంఠం, భూములకు కూడా హక్కులు కల్పించుట, సమగ్ర భూ సర్వే ద్వారా రెవెన్యూ రికార్డును ఆధునికరించుట....తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, జాయింట్ కలెక్టర్ల కోర్టుల ఏర్పాటు...జిల్లాకు ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు...రైతులకు ఉచిత న్యాయ



సలహాదారుల ఏర్పాటు..సమస్త గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాభివృద్ధిలో, సంక్షేమ పథకాలు అమలులో... ఎన్నికల విధులలో... ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే అధికారులు రావడంతో గ్రామాలలో పటిష్టమైన రెవిన్యూ వ్యవస్థను నెలకొల్పినట్లు అవుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాలన సౌలభ్యం కలుగుతుందని గరికె ఉపేంద్ర రావు తెలిపారు. గత నిరంకుశ ప్రభుత్వ పాలనలో చెట్టుకు ఒకరు పుట్టకు ఒకరుగా చెల్లాచెదురు చేసిన.... డి గ్రేట్ చేయబడి... అటానమస్ బాడీస్ లోకి నెట్టీ వేయబడిన.... సర్వీస్ రూల్స్ కోల్పోయి.... పే ప్రొటెక్షన్ కోల్పోయి.... పదోన్నతులు కోల్పోయి.... సమాజంలో అవమానాలు తట్టుకోలేక వందలాదిమంది రకాల మరణం చెందిన పూర్వ వీఆర్వోల అస్తవ్యస్తమైన సర్వీస్ ను నేటి ప్రజా ప్రభుత్వం గమనించి... 6000 మంది పూర్వ విఆర్ఓ, వీఆర్ఏలను తిరిగి జీవో ఎంఎస్ నెంబర్ 41 ద్వారా అన్న నేడు తిరిగి గ్రామ పాలన ఆఫీసర్లుగా తీసుకుంటూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, గౌరవ రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ గారికి, రెవెన్యూ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చి రెడ్డికి, డిప్యూటీ కలెక్టర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణకి... టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రావుకి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గరిక ఉపేంద్రరావు, వి లక్ష్మీ నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మం, కొత్తగూడెం పట్టు రైతుల విజ్ఞాన యాత్ర





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రైతులు సంప్రదాయ పంటలతో నష్టపోకుండా పట్టు పరిశ్రమ చేపట్టి నెలవారీ ఆదాయాన్ని పొంది అభివృద్ధి పథం వైపు సాగలని పట్టు పరిశ్రమ జిల్లా ఉప సంచాలకులు శ్రీ ముత్యాలు తెలిపినారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల నుండి 50 మంది రైతులు విజ్ఞాన యాత్రగా రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలము, కోరింటకుంట గ్రామంలోని మల్బరీ తోటలను, పట్టు పురుగుల పెంపకము, రేరింగ్ షెడ్డులను పరిశీలించారు. శాస్త్రవేత్తలు వినోద్ కుమార్, రాఘవేంద్ర పట్టు గూళ్ళు తీసే విధానంలో మెళకువలను, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించారు. ఖమ్మం జిల్లా భూములు సాగుకు అనుకూలమైనవి. రాబోవు రోజులలో రైతులు మల్బరీ సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఈ విజ్ఞాన యాత్ర లో సహాయ పట్టు పరిశ్రమ అధికారి దేవరాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## త్రివేణిలో అవగాహన కార్యక్రమాలు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మార్చి 22 శనివారం రాత్రి 8.30 నుంచి 9.30 వరకు గంటపాటు అవసరం లేని లైట్లు, విద్యుత్ ఉపకరణాలను స్విచ్ఛాఫ్ చేసి ఎర్త్ అవర్ కార్యక్రమం లో పాల్గొనలాని, భూమిని పరిరక్షించాలి అని త్రివేణి పాఠశాల యాజమాన్యం మరియు ఖమ్మం జిల్లా ఎన్సీఎస్సీ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు ఈ ఎర్త్ అవర్ క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిగ్నేచర్ కాంపెయినీంగ్ మరియు వాటర్ డే ను పురస్కరించుకొని నీటి యొక్క ప్రాముఖ్యతను, వాతావరణ సమతుల్యతను కాపాడటంలో నీటి వనరుల ఆవశ్యకతను తెలియేచేసేలా విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్ర లేఖనం పోటీలను గణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు సంవత్సరానికి ఒక రోజున 'ఎర్త్ అవర్'



పాటిస్తున్నారు. వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు దీనిని జరుపుకొంటున్నారు. ఈ రోజు రాత్రి 8.30 నుంచి 9.30 వరకు గంటపాటు అంద రూ అవసరం లేని లైట్లను ఆపివేయాల్సి ఉంటుంది అని అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ ఆస్ట్రేలియాలోని సిడ్నీలో 2007లో ఎర్త్ అవర్ పురుడుపోసుకు ంది. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూ ఎఫ్) దీనిని ప్రారంభించింది. వాతావరణ మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఒక గంటపాటు లైట్లు ఆపివేయాలని పిలుపునిచ్చింది. అప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది దీనిని కొనసాగిస్తున్నారు అని అన్నారు మరియు వాటర్ డే సందర్భంగా నీటి వనరుల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఆన్లైన్ బెట్టింగ్ యాప్లపై అవగాహనా సదస్సు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

శనివారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లపై జరిగిన అవగాహనా సదస్సులో ఖమ్మం ఎ.సి.పి. యస్. వెంకటేష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవటానికి మరియు విజ్ఞానాన్ని అలవరుచుకోవటానికి సాధనంగా ఉండే మెబైల్ను తమ భవిష్యత్తును మెరుగు పరచుకోవటానికి వినియోగించుకోకుండా ఆన్లైన్ బెట్టింగ్ మరియు గేమింగ్ యాప్ల ద్వారా పలు వ్యసనాలకు లోనవుతున్నానని ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టపడి తమ విలువైన సమయాన్ని చదువుల కొరకు వెచ్చించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తమ తల్లిదండ్రులు మరియు అధ్యాపకులు గర్వించేలా చేయాలని వారు తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మట్లాడుతూ ఇటీవల కాలంలో యువత తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ల



వ్యసనాలకు లోనై ఆర్థిక నష్టాలతో మానసిక పత్తిడికి గురై తమ విలువైన జీవితాన్నినప్ప పరుచుకుంటుంన్నారని, ఇటువంటి ఆకర్షణలకు లోనుకాకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకొని తమ దృష్టిని ఉజ్వల భవిష్యత్తుపై పెట్టాలని ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ బెట్టింగ్ యాప్ల ఆకర్షణీయంగా కనిపించిన దాని వెనుక ఉన్న నష్టాన్ని, దాని ప్రభావం ఎంతో తీవ్రమైందని గుర్తించాలని, తమను తామే పరీక్షించుకొని వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తును సంరక్షించుకోవలని ఆమె తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ విద్యార్థులతో బెట్టింగ్ మరియు గేమింగ్ యాప్లకు దూరంగా ఉండి తోటి స్నేహితులకు అవగామానా కల్పిస్తూ సమాజ శ్రేయస్సు మరియు దేశ భవిష్యత్తుకు తోడ్పడతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముఖ్య అతిధిగా విచ్చేసిన ఖమ్మం ఎ.సి.పి. వెంకటేష్ను కళాశాల సిబ్బంది మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలకు చెన్నైలో ఘన స్వాగతం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ సుంకర (శంభీపూర్) రాజు తదితర ప్రముఖులతో కలిసి చెన్నై చేరుకున్న సందర్భంలో వారికి డిఎంకె నాయకులు ఘన స్వాగతం పలికారు.తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె ప్రధాన కార్యదర్శి స్టాలిన్ ఆధ్వర్యాన డీలిమిటేషన్ పై శనివారం జరిగే అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యేందుకు గాను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ నాయకత్వాన శుక్రవారం రాత్రి చెన్నై చేరుకున్న ప్రతినిధి బృందానికి ఎంపీ కనిమొళి తదితర ప్రముఖులు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించి స్వాగతం చెప్పారు.

## ఘనంగా శాలివాహన వేడుక




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలివాహన చక్రవర్తి గౌతమీపుత్ర శాతకర్ణి జయంతి వేడుకలు శనివారం ఖమ్మం నగరంలోని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి గౌతమీపుత్ర శాతకర్ణి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశాన్ని పాలించిన రాజులలో నీతి నిబద్ధతతో ప్రజా శ్రేయస్సు కై భారతదేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి సుపరిపాలన అందించిన మన శాలివాహన కుమ్మరి కులానికి చెందిన మొట్టమొదటి తెలుగు రాజు కావడంతో భారతదేశానికి వారు అందించిన సేవలను కొనియాడుతూ వారి జయంతిని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫే ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ గౌరవ అధ్యక్షులు నాంపల్లి పాపారావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి రమేష్ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ కోశాధికారి కొలిచలం చిరంజీవి సహాయ కార్యదర్శి గుమ్మిడెల్లీ సైదులు ప్రచార కార్యదర్శి దరిపెల్లి భాస్కరరావు సలహాదారు ఖమ్మం పాటి హనుమంతరావు సమన్వయకర్త కొత్తపల్లి సర్వే మీడియా విభాగం చేతరాజు పల్లి చందు యూత్ అధ్యక్షులు రాచర్ల రాజు పాల్గొని శాలివాహన చక్రవర్తి గౌతమీపుత్ర శాతకర్ణి మహారాజుకు ఘనంగా నివాళులర్పించారు.

# శాసనమండలిలో ప్రజా గొంతుక.. తాత మధుసూదన్

**వ్యాస కర్త... బంకా మల్లయ్య**

బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శాసనమండలిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ జిల్లా ప్రధాన సమస్యలపై ప్రజా గొంతుకను వినిపించారు సింగరేణి ఓపెన్ కాస్ట్ ద్వారా సత్తుపల్లి నియోజకవర్గంలో కృష్టారం తదితర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని దానిని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని సభా దృష్టికి తీసుకుని వచ్చారు సీతారామ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాల్లో నీళ్లు అందుతున్నాయని ఇది కెసిఆర్ హయాంలో జరిగిన పనిఅని ఆయన అన్నారు కెసిఆర్ ఆదేశాలనుసారం శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు ఏ ఒక్కరోజు గైర్హాజరు కాకుండా ప్రజా సమస్యలపై ఈ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీశారు ఈ సందర్భంగా వచ్చిన అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ శ్రీ తాతా మధుసూదన్ ఈ సందర్భంగా వినియోగించుకున్నారు ఖమ్మం టూ సూర్యాపేట నుండి హైదరాబాద్ వరకు నేషనల్ హైవే పై వ్యర్థాలు ఎద జల్లుతున్నారని కొంత ఆక్రమణ కూడా గురవుతుందని దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రధానంగా డ్రింకింగ్ వాటర్ పై ఆయన మాట్లాడారు ప్రభుత్వం ఈ ఏడాది పెట్టిన బడ్జెట్ గత బడ్జెట్ను పోల్చుకుంటే అంతా డొల్లగా అంకెల గారడిగా ఉందని ఆయన వివరించారు పెట్టింది ఎక్కువ ఖర్చు మాత్రం తక్కువ అన్నారు సభలో పెట్టిన ఎస్సీ వర్గీకరణ 42 శాతం రిజర్వేషన్ స్థానిక ఉద్యోగాల్లో రిజర్వేషన్ బిల్లులు వీటిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు బడ్జెట్పై క్లారిఫికేషన్ అడుగుతున్న



సందర్భంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల పట్ల మండలి స్పీకర్ చూపుతున్న వివక్షతకు నిరసనగా సభ నుండి వాకౌట్ చేశారు దీనిపై ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్ నవీన్ రెడ్డి లు ఈ ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండించారు వాకౌట్ చేశారు రైతాంగ సమస్యలపై మాట్లాడేందుకు వాయిదా తీర్మానం అడగుగా స్పీకర్ అవకాశం ఇవ్వకుండా తిరస్కరించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా 72,000 కోట్ల అప్పు తెలంగాణా రాష్ట్ర హైవేతో ప్రభుత్వం మీద వేస్తే అప్పుతోపాటు మొత్తం పది సంవత్సరాల కాలంలో 4 లక్షల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అప్పు చేస్తే 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు 1, లక్ష 58 వేల కోట్లని మరో మూడున్నర ఏళ్లలో ఎంత అవుతుందని ఆయన ప్రశ్నించారు దీనిపై ప్రభుత్వం తప్పులను ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఎత్తిచూపారు మిర్చి రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బడ్జెట్ ప్రారంభం ఆయన దగ్గర నుండి ఏడు రోజులు పాటు సభ నిర్వహిస్తే ఏ ఒక్కరోజు గైరాహాౌర కాకుండా ప్రతి నిమిషాన్ని అందివచ్చిన ప్రతి సదవకాశాన్ని రాష్ట్ర ప్రజానీకం అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల తరఫున తన వాణిని వినిపించిన మన ప్రజా ప్రతినిధి తాత మధుసూదన్ గారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు

**ఆదివారం ఖమ్మం రాక**

శాసన మండలి సమావేశాలు తిరిగి 26 ,27 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం ఖమ్మం వస్తున్న మన పార్టీ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ గారికి స్వాగతం ఈ సందర్భంగా కార్యకర్తలకు సాయంత్రం అందుబాటులో ఉంటారు

26 27 తేదీల్లో తిరిగి జరిగే సమావేశాల్లో అనేక అంశాలపై సభలో మాట్లాడనున్నారు అటు శాసనసభలో మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ఇటు మండలిలో కవిత తాత మధుసూదన్ ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు అనే అంశాలపై ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టారు సమస్యలపై సమాధానం లేకనే సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ని సమావేశలు జరిగేంతవరకు సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే ! ప్రజల తరఫున మన వానిని శాసనమండలిలో వినిపించిన మనందరి ఉమ్మడి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కు హ్యాట్సాఫ్.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నెల్లూరి సేవల ప్రారంభం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ పెద్దల ఆశీర్వాదాలను పొందుతున్నారు. ఈ క్రమంలో, ఆయన తెలంగాణ రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి ఆశీస్సులు పొందారు. అలానే, నెల్లూరి కోటేశ్వరరావు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సన్నె ఉదయ ప్రతాప్ ని కూడా మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసి, జిల్లాలో బీజేపీని మరింత విస్తరించేందుకు నూతన అధ్యక్షుడు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం అసెంబ్లీ నేతలు, త్రీ టౌన్, టూ టౌన్, ఖమ్మం రూరల్, రఘునాథపాలెం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## బీజేపీ నేత రమేష్‌కు పరామర్శ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం అర్బన్ టౌన్ ఉపాధ్యక్షుడు పడిసబోయిన రమేష్‌ను ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పరామర్శించారు. ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. నెల్లూరి తో పాటు జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ఉపేందర్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, అర్బన్ టౌన్ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు మందనపు సుబ్బారావు, తడుపునూరి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన

- గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ల ప్రాంతాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 23వ తేదీన ఆదివారం (రేపు) ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10.30గంటలకు గుర్రాలపాడు, 11.00గంటలకు వెంకటగిరి, 11.30గంటలకు గుదిమళ్ల ప్రాంతాల్లో జరిగే బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం అదరహో

- చిన్నారుల నృత్యాలతో హోరెత్తిన వార్షికోత్సవ సంబురం.
- హాజరైన టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, డీఈవో సోమశేఖర్ శర్మ.









**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 13వ వార్షికోత్సవం శనివారం పాఠశాల మైదానంలో సంబురంగా జరిగింది. డిజిటల్ లైట్ల వెలుగులతో భారీ సెట్టింగ్‌తో ఏర్పాటు చేసిన పాఠశాలవార్షికోత్సవ వేదిక పై స్వాగత నృత్యాలతో విద్యార్థులు అతిథులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో తొలుత రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు , జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తో చదువుల్లో అగ్రభాగాన నిలుపుతూ సైన్స్ ఎక్స్పో, క్రీడా, సాంస్కృతిక, నేషనల్ ఒలంపియాడ్స్, మహనీయుల, పర్వదినాల నిర్వహణ తదితర అన్ని అంశాలలో అగ్రభాగాన నిలిచేలా నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిధి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మువ్వా విజయబాబు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో విద్యార్థులను ఉన్నతంగా అభివృద్ధి అయ్యేలా తీర్చిదిద్దడానికి పాఠశాల నిర్వహిస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థుల మనోభావాల ప్రకారం విద్యను అందించడం ద్వారా వారిలో చురుకుదనం పెరిగి ఉత్తమంగా రాణించగలుగుతారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కుల కోసం కాకుండా జ్ఞాన సముపార్జన కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఆల్రౌండర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి, తల్లిదండ్రులకు గౌరవం పెంచే విధంగా ఎదగాలని కోరారు. స్మార్ట్ కిడ్జ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న కృషి అభినందనీయమని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు , పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో, నేషనల్ ఒలంపియాడ్స్, వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతి ప్రధానం చేశారు. యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అతిథులు అందించారు. సభా అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద, గిరిజన, సాంప్రదాయ, సిని నృత్యాలు, లఘు నాటికలు అందరినీ ఉర్రూతలూగించాయి. పాఠశాల 13వ వార్షికోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్యలు పర్యవేక్షించారు.

## నేడు వైరాలో భగత్ సింగ్ 94 వర్ధంతి

- సిపిఎం భారీ బైక్ ర్యాలీ....
- సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

**వైరా టౌన్, కెరటం న్యూస్**



విప్లవ యోధులు దేశ స్వాతంత్రం కోసం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల మార్చి 23న 94వ వర్ధంతి సందర్భంగా సిపిఎం వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గం కేంద్రం వైరా లో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఉదయం 10 గంటలకు పరుచూరి గార్డెన్ నుంచి రింగ్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. మోటార్ సైకిల్ ర్యాలీలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లతో పాటు జిల్లా, డివిజన్, మండల నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. సిపిఎం వైరా పట్టణ, వైరా రూరల్, కొణిజర్ల మండలాల నుంచి సిపిఎం శ్రేణులు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ

- ప్రజా సంఘాల సమావేశంలో బాగం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**






సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల మండల, జిల్లా మహాసభలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు, పట్టణ, నగర కార్యదర్శుల సంయుక్త సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టాలన్నారు. ఏప్రిల్ చివరి నాటికి అన్ని ప్రజా సంఘాల మహాసభలను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది సిపిఐ -శత వసంత ఉత్సవాలు జరుగుతున్నాయని శత వసంత ఉత్సవ జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలోనే జరగనున్నందున పార్టీ మహాసభలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పాలకులు గ్రామీణ ప్రాంత సమస్యలపై దృష్టి సారించడం లేదన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని హేమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. యువజన విద్యార్థులు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. డిసెంబర్ 26న జరిగే శత వసంత ఉత్సవ ముగింపు సభకు జిల్లా నుంచి రెండు వేల మంది జనసేవాదళ్ కార్యకర్తలను తయారు చేయాలని ఈలోపు జిల్లా వ్యాప్తంగా శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.